
ఏటూరునాగారం : సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు


వెంకటాపూర్ : రామప్పలో..


గోవిందరావుపేట : బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు


మంగపేటలో..

# గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ

- **ములుగు జిల్లాలో ఘనంగా సద్దుల బతుకమ్మ**
- **ఊరూరా ఆడిపాడిన మహిళలు**
- **చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి.. వాయినాలు ఇచ్చిపుచ్చుకున్న ఆడపడుచులు**

ఏటూరునాగారం, అక్టోబర్ 22 : ములుగు జిల్లాలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గౌరమ్మ గంగమ్మ ఒడికి చేరింది. వెళ్లిరా బతుకమ్మ మళ్లీ రావమ్మా అంటూ వాగులు, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. అనంతరం ఆడపడుచులు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఇందులో భాగంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బొడ్రాయి, బస్టాండ్, రామాలయం, శివాలయం, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణ స్థలంతో పాటు పలు ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఎస్సై కృష్ణ ప్రసాద్, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ తదితరులు వేడుకలను ప్రారంభించారు. మహిళలు, యువతులు బతుకమ్మ ఆట పాటలతో సంబురంగా గడిపారు. అనంతరం జంపన్నవాగులో నిమజ్జనం చేశారు. బొడ్రాయి వద్ద జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలో ఆదివారం సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమదేవి, బీఆర్ఎస్ నాయకుడు మల్క రమేశ్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, సర్పంచ్‌లు మెడబోయిన అశోక్, మందల సుచరితా శ్రీధర్‌రెడ్డి, డోలి రజితా శ్రీనివాస్, మేకల మహేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : సద్దుల బతుకమ్మ వేడుకలు మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండలంలోని చల్వాయిలో గౌరారం చెరువు వద్ద, గోవిందరావుపేటలో దయ్యాలవాగు బ్రిడ్జి వద్ద, పస్రాలో మేడారం రహదారిలోని దయ్యాలవాగు బ్రిడ్జి వద్ద మహిళలు బతుకమ్మ ఆడుకున్నారు. ఈ సందర్భంగా పస్రా సీఐ శంకర్, ఎస్సై మస్తాన్‌ల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**తాడ్వాయిలో..**

తాడ్వాయి : మండలంలో ఆదివారం సద్దుల బతుకమ్మను ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని బొడ్రాయి వద్దకు తీసుకువెళ్లి మహిళలంతా బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం సమీపంలోని చెరువుల వద్దకు వెళ్లి అక్కడ ఆడుకున్న అనంతరం నిమజ్జనం చేశారు.

**వెంకటాపురం (నూగూరు)లో..**

వెంకటాపురం (నూగూరు) : మండలంలో సద్దుల బతకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం దేవాలయాలు, గ్రామ కూడళ్లలో పాటలు పాడుతూ, కోలాటాలు అడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


గోవిందరావుపేటలో బతుకమ్మ వేడుకలు

**కన్నాయిగూడెంలో..**

కన్నాయిగూడెం : మండలంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి గ్రామంలో ఆడపడుచులంతా కలిసి సాయంత్ర బతుకమ్మ పాటలు పాడి ఆడిన అనంతరం దగ్గరలోని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

**మంగపేటలో..**

మంగపేట : మంగపేట మండలంలో ఆదివారం ఆడపడుచులు సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం అందరూ ఒక్కచోట చేరి ఆడిపాడిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**వాజేడులో..**

వాజేడు : మండల కేంద్రంతోపాటు ప్రగళ్లపల్లి, జగన్నాథపురం, పేరూరు, పెద్దగొల్లగూడెం, అరుణాచలపురం, కొప్పుసూరు, మొరుమురుకాలనీ తదితర గ్రామాల్లో ఆదివారం ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు.

## నైపుణ్యాభివృద్ధికి క్రీడలు దోహదం

**డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య**

ములుగు రూరల్, అక్టోబర్ 22 : యువత నైపుణ్యాభివృద్ధికి క్రీడలు దోహద పడతాయని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ములుగు, వెంకటాపూర్ మండలాలకు చెందిన యువతకు క్రీడలు నిర్వహించడం అభినందనీయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, రవి, రత్నం, టీఎల్ రవి, సునీల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య


ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలో రావణ వధకు జరుగుతున్న ఏర్పాట్లు


ఏటూరునాగారం : మైదానంలో డోజర్‌తో జరుగుతున్న చదును పనులు

## రావణ వధకు ఏర్పాట్లు పూర్తి

ములుగు రూరల్, అక్టోబర్ 22 : దసరా పండుగ సందర్భంగా ములుగులో ధర్మజాగరణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రావణాసుర వధకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అధ్యక్షుడు గండ్రకోట కుమార్ నేతృత్వంలో ములుగులో చేపడుతున్న ఈ వేడుకలకు ఎప్పటి లాగే పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. 10 ఎకరాల స్థలంలో 10 వేల కుర్చీలను ఏర్పాటు చేసి రావణ వధను నిర్వహించనున్నారు. ముఖ్య వక్తగా రిటైర్డ్ ప్రొఫెసర్ గిరిజా మనోహర్‌బాబు హాజరుకానున్నారు. కార్యక్రమ కరపత్రాలు, పోస్టర్లను ఇప్పటికే ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

**ఏటూరునాగారంలో..**

ఏటూరునాగారం : మండల కేంద్రంలో శమీ మైదానంలో సోమవారం సాయంత్రం శమీ పూజ, రావణాసుర వధ నిర్వహించేందుకు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. 35 అడుగుల రావణాసుర ప్రతిమను ముఖ్య అతిథుల చేతుల మీదుగా దహనం చేయనున్న నేపథ్యంలో మైదానాన్ని చదును చేశారు. కరకట్ట నుంచి శమీ మైదానం వరకు విద్యుద్దీపాలను అలంకరించారు. సాయంత్రం 4 గంటలకు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామస్తులు శమీ మైదానానికి తరలి వెళ్లనున్నారు. 6 గంటలకు శమీ పూజ అనంతరం రాత్రి 8 గంటలకు రావణాసుర దహనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## భీమ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఏటూరునాగారం, అక్టోబర్ 22 : భీమ్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు వెళ్లాలని ఐటీడీఏ పీవో అంకిత్ సూచించారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన కుమ్రంభీం జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివాసీలు విద్యా రంగంలో ముందంజలో ఉంటూ ఐటీడీఏ కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని పీవో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఏవో దామోదర్ స్వామి, ఎస్‌వో రాజ్‌కుమార్, ఏసీఎంవో కోడి రవీందర్, పులిశె బాలకృష్ణ, శోభన్, రాంబాబు, నల్లబోయిన కోటయ్య, పొదెం కృష్ణ ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : కుమ్రంభీం జయంతి వేడుకలను ఆదివా రం ఆదివాసీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. మండలంలోని పస్రాలో భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకుడు యాలం ఆదినారాయణ మాట్లాడుతూ కొమురంభీం పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు విద్యా, ఉద్యోగ రంగంలో ముందంజలో ఉండాలన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు వట్టం సురేశ్, జిల్లా కార్యదర్శి బాలరాజు, విశ్వనాథ్, ఉద్యోగులు కృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


ఏటూరునాగారం : మాట్లాడుతున్న పీవో అంకిత్

### సమ్మక్క బరాజ్ వద్ద
## పెరిగిన గోదావరి

కన్నాయిగూడెం, అక్టోబర్ 22 : మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి వరద పెరుగుతోంది. ఆదివారం ఎగువ నుంచి 2.09 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో సమ్మక్క బరాజ్ 20 గేట్లను ఎత్తి 1.39 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు పంపిస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని రెండు మోటర్లతో నీటి పంపింగ్ కొనసాగుతోంది. ఫేస్ 3లోని మూడు మోటర్లను ఆన్ చేయగా, ఆదివారం ఒక మోటర్ ఆఫ్ చేసినట్లు అధికారులు తెలిపారు. 2.84 టీఎంసీల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలించినట్లు డీఈ శరత్, ఎఈఈ సాయిరాం తెలిపారు.


రామప్పలో పూజలు చేస్తున్న భక్తులు

## రామప్పలో సండే సందడి

వెంకటాపూర్, అక్టోబర్ 22 : మండలంలోని రామప్ప దేవాలయం ఆదివారం, సద్దుల బతుకమ్మ సందర్భంగా పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో పర్యాటకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.